# గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ సి.ప్రవీణ్ కుమార్

## క్రిమినల్ పిటిషన్ నెం. 13097/2016

**ఉత్తర్వు:**

క్రైమ్ నెంబరు .82/2016గా రాజాంపోలీసు స్టేషన్ ,శ్రీకాకుళం జిల్లాలో నమోదుకాబడిన కేసులో మొదటి ముద్దాయి ఎ –15గా మరియు ముద్దాయిగా చూపబడని రెండవ పిటిషనర్ ప్రస్తుత దరఖాస్తును సి .ఆర్.పి.సి. విభాగము 438 క్రింద పైన చెప్పిన క్రైమ్ లో వారు అరెస్టు అయితే వారిని విడుదల చేయాలని కోరుతూదాఖలు చేసిరి .క్రైమ్ నెం .82/2016 మొదటి పిటిషనర్ మరియు మిగతా వారిపై ఐ .పి.సిలోని విభాగములు 304–ఏ, 338 ఐ .పి.సి లోని 109 విభాగముతో కలిపి మరియు పేలుడు పదార్థాల చట్టము, 1908 క్రింద శిక్షార్హులని నమోదు చేసిరి.

2. ప్రాసిక్యూషన్ వారి కేసు ఈక్రింది విధముగా ఉన్నది.

ఎ1, ఎ4, ఎ5, మరియు ఎ 10 తాటాకు గుడిసెలో నివసించేవారు . మందుగుండు సామాగ్రిని తయారుచేయుటకు విజయనగరములో మందు గుండు సామాన్లు అమ్మే పిటిషనర్ నుండి ముడి పదార్థములను తెచ్చుకున్నారని గురవము గ్రామము, రాజాం మండలము యొక్క వి.ఆర్.ఓ ఒక

రిపోర్టు ఇచ్చేను .వినియోగదారుల మరియు చుట్టు ప్రక్క గ్రామ ప్రజలు పెళ్లిళ్లు ,ఉత్సవాలకు మరియు తక్కిన వాటికి మందు గుండు సామాను కొరకు ఆర్డర్ చేసినందున వారు పెద్ద మొత్తముగా

పదార్ధములను పోగుచేసి మందుగుండు సామాను తయారుచేయుదురని ముద్దాయిల వాదన . ఇలా ఉండగా,తేదీ 18-04-2016 ఉదయము, ఎ1, ఎ2, డి3, డి4, ఎ5, ఎ6, ఎ7, ఎ8, ఎ9, ఎ10, ఎ11, ఎ12 మరియు వారి బంధువులైన డి .1 మరియు డి .2 బాణసంచాను పాలవలస శ్రీనివాసరావుకు చెందిన తాటకు గుడిసెలో తయారుచేయుచుండగా మందుగుండు సామాన్ల వలనప్రేలుడు సంభవించి పెద్ద శబ్దముతో అగ్నికణాలు తాటాకు గుడిసెను చుట్టిముట్టినందున భారీ మంటలు చెలరేగెను. అగ్నికణాలు తాటాకు గుడిసెలను చుట్టిముట్టినందున మందు గుండు సామాన్లు తయారు చేయుచున్న నలుగురు చనిపోయిరి . చాలామంది గాయపడిరి .వాస్తవానికి చాలా మంది ముద్దాయిల శరీరమంతా కాలిన గాయాల బారిన పడినారు.అట్టి పదార్ధములను దగ్గరుంచుకొనుటకు ఎటువంటి అధికారము లేని వారికి ఎ -15 పదార్ధములను సరఫరాచేసినందున అతనికి వ్యతిరేకముగా ప్రస్తుత కేసు నమోదు కాబడినది.

3. పిటిషనర్ల తరపున గల న్యాయవాది వాదన :- కానీ, అట్టి వాదనను అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వ్యతిరేకించెను. మొదటి పిటిషనరు ప్రేలుడు పదార్ధములను నిలవచేయుటకు , లైసెన్స్ లేని వ్యక్తులకు అమ్మ కూడదని అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదించెను.

4. పిటిషనర్ల తరుపున న్యాయవాది మొదటి పిటిషనర్ ప్రేలుడుపదార్ధములు /మందు గుండు పదార్ధములను అమ్ముటకు భారత ప్రభుత్వము వారు జారీ చేసిన అనుమతి పత్రములను రికార్డులో పొందుపరచెనుబాణాసంచా పదార్ధములను చైనీస్ క్రాకర్స్ /స్పార్క్లెర్స్ పొందుటకు

అమ్ముటకు తేది .30-03-2016 నాడు ఇచ్చిన లైసెన్స్ ను రికార్డులో పొందుపరచెను .ఆ లైసెన్స్ 5 సంవత్సరముల వరకుఅమలులో నుండును . తేది.31-03-2021లోఅట్టి కాలవ్యవధి ముగియును చట్టప్రకారము పొందుపర్చిన నిబంధనలను అతిక్రమించినప్పుడు లైసెన్స్ రద్దు పరచుట లేక **ఉపసంహరించుట** జరుగును . గంధకమును అమ్ముటకు గలలైసెన్స్ను కూడా రికార్డులో పొందు పరచెను. అట్టి లైసెన్స్ఇప్పటికీ అమలులో గలదు .అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ చూపించిన వస్తువుల ద్వారా నేర స్థలము నుండి గంధకము మాత్రమే కాక మిగతా పదార్ధములు కూడా స్వాధీన పర్చుకొనిరని తెలియుచున్నది.ఖచ్చితంగా పిటిషనర్ కు చెప్పిన పదార్ధాన్ని విక్రయించడానికి లైసెన్స్ లేదు.

5. సాక్షుల యొక్క స్టేట్ మెంట్స్ మరియు ముద్దాయిల ఒప్పుకోలు వలననూ , గంధకము అమ్ముటకు లైసెన్స్ గల పిటిషనర్ వద్ద నుండి మొత్తము పదార్ధము కొనుగోలు చేసిరని తెలియుచున్నది.కావున ముందస్తు బెయిల్ కొరకు పిటిషనర్ చేసిన మనవి అంగీకరించబడదు.ఏమైనను మిగిలిన ముద్దాయిలందరూ , బెయిల్ పై విడుదల అయినందన కావాలంటే పిటిషనర్ సంబంధిత కోర్టులో లొంగిపోయి , ముందుగా, పబ్లిక్ ప్రాసిక్యూటరకు నోటీసు ఇచ్చి రెగ్యులర్ బెయిల్ కొరకు అప్లికేషన్ దాఖలు చేయాలని సలహా పిటిషనర్ ఆ విధముగా చేసినప్పుడు చట్టరీత్యా అట్టి బెయిల్ ను వీలైనంత త్వరగా ఇవ్వవచ్చును.

6. పైన చెప్పిన ఆదేశాలతో, క్రిమినల్ పిటిషన్ ను పరిష్కరించడమైనది.

_ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _

**న్యాయమూర్తి సి. ప్రవీణ్ కుమార్**

తేదీ: 16.09.2016